పుష్కర కన్య

మురాల రాఘవయ్య

ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది పాలకులు మారినా, మారని విజయవాడ రూపురేఖలు, పుష్కరాలు మార్చివేశాయని జన వాక్యం బయలుదేరింది. వినోద కార్యక్రమాలు రాత్రీ పగలూ కూడా యాత్రికుల్ని అలరింపజేశాయి తెల్లవార్లూ వుండే నాటకాలు, ఎగ్జిబిషన్, భక్తిని ముక్తినీ చేకూర్చే తిరుపతి దేవస్థానం వారి కళాక్షేత్రం లోని దేవాలయ సముదాయం యివన్నీ తిరిగిన రామారావు అనుకున్న ప్రకారం దుర్గా ఘటం దగ్గిరికి వెళ్ళేసరికి, అక్కడ జన సందోహం యిసుకవేస్తే రాలటంలేదు. మైకులలో రకరకాల హెచ్చరికలతోపాటు, పిల్లలు తప్పిపోవటం, తప్పిపోయిన పిల్లలను మైకుల దగ్గర పెట్టి ఏడిపించటం అంతా వింతగా అనిపించింది రామారావుకి

రామారావుకి 'ఈత' వచ్చు. అంచేత కొంచెం ప్రక్కన లోతు నీటిలో స్నానం చేయాలనుకుని, అవతలగా వెళాడు. పోలీసుల కళ్ళు కప్పి మరీ లోతు నీటిలో మునిగిపోబోతున్న ఒక అంగనను రామారావు చూసి రక్షించాడు. ఆమె అప్పటికే నీటిలో మునిగి చాలా నీరు త్రాగింది అంతా గుమిగూడి ఆమె త్రాగిన నీరును కక్కించారు. ఆమె ఆత్మహత్య కోసం అంతపనీ చేసిందని రామూ అనుకున్నాడు. ఇదంతా తెలిస్తే పోలీసులు గొడవ చేస్తారని, ఆమెను కొంచెం దూరంగా తీసుకువెళ్ళాడు రాము

"ఎవరా అమ్మాయి?" ఒక పోలీసు ప్రశ్న.

"నాకు తెలిసిన అమ్మాయిలెండి ప్రమాదవశాత్తూ పక్కకు లోతునీళ్ళలోకి వెళ్ళింది" రామూ తడుముకోకుండా చెప్పాడు

"అవునా అమ్మా!" ఆ అమ్మాయిని అడిగాడు వాలంటీరు

అవునన్నట్లు తలవూపింది ఆ అమ్మాయి, యింకా ఏమి విపత్తు జరుగుతుందో ననే భయంతో.

ఆమె ప్రవర్తన రామూకి వికారంగా కనిపించినా, ఆ పరిస్థితిలో ఏ స్త్రీ అయినా అంతకన్నా ఏమి చేస్తుందని సరిపెట్టుకున్నాడు

నేను ఆ క్షణంలో దైవికంగా అడ్డుపడకపోతే ఆమె ప్రాణాలు ఆ క్షణంలో అనంతవాయువుల్లో కలిసి పోయేవికదా! అనుకున్నాడు రామూ.

"ఎందుకింత అఘాయిత్యానికి పాల్పడ్డావు? ఆత్మహత్య నేరమని తెలుసా?" అందంగా అలంకరించుకొని కృష్ణానదిలో ఆత్మహత్యకు ప్రయత్నించిన ఆ యువతిని అడిగాడు రాము

"చచ్చిపోవాలనుకున్నాను. మీరు అనవసరంగా నా జీవితాన్ని పొడిగించారు" ఆధునిక అలంకరణలో వున్న యువతి సమాధానం.

"చచ్చిపోదామనుకున్న మీకు యీ అలంకరణ ఏమిటి? ఈ హంగు దేనికి?" ఆమె వంక, రాము అనుమానంగా చూస్తూ అన్నాడు

"ఏమిలేదండీ! బి. ఏ. వరకు చదువుకున్నాను ఆస్తి వున్నాయి. కాని ఏభై ఏళ్ల మేనమామకిచ్చి నన్ను పెండ్లి చేయాలని మా వాళ్ళు నిశ్చయించారు మా మేనమామకి చాలా ఆస్తి వున్న మూలంగా ఆస్తికి ఆశపడి మా వాళ్ళు అటూ నిర్ణయించారు. కాదంటే చంపేస్తామంటున్నారు అందుకే మా యింట్లో నుండి పారిపోయి వచ్చాను" తన కథ జాలిగా చెప్పింది ఆ అబల

అసలు విషయం అప్పటికి అర్థమైంది. "యీ దేశంలో నూటికి అరువది మంది యువతులకి కలిగే అన్యాయమే యిది!" అనుకున్నాడు రామూ.

ప్రక్కనేవున్న సూట్‌కేస్‌తో అక్కడే నిలబడిందా యువతి

"మీ పేరు?" రామూ అడిగాడు.

"రాణీ అంటారండీ" మామూలుగా సమాధానం.

సంతానము
గర్భాశయ వ్యాధులు
సుఖప్రసవము
సెక్స్ ఆంతరంగిక సమస్యలు
మొలలు,చర్మవ్యాధులకు
అనుభవ చికిత్స.
పోస్టుద్వారా చికిత్సకలదు.

సరోజ నర్సింగ్ హోమ్

(డా॥ఎస్ సరోజినీదేవి-డా॥వి మధు)
(సెక్స్ స్పెషలిస్ట్)
శ్రీనివాసమహల్,గణపతిరావురోడ్ విజయవాడ

సినీ తారలు

ఏయన్నార్, ఎన్.టి.ఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు వగైరా హీరోల జీవిత విశేష పుస్తకంగాని, ఒక సినీతార కార్డు సైజు ఫోటో గాని 3 రూ. తెలుగు, హిందీ తారల అడ్రసుల పుస్తకం 2 రూ. ఈ క్రింది అడ్రసుకు ఎం. ఓ. చేసినవారికి పంపబడును.

వై. కె. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ-2.



1 పట్టాభి మార్కెట్ ... మచిలీపట్నం
2. శేషయ్య వీధి ...... విజయవాడ-1
3 ట్రంకు రోడ్డు .... నెల్లూరు
4 6 కార్ స్ట్రీట్ .... తిరుపతి
5 గాంధీ రోడ్డు .... తిరుపతి
6 సుభాష్ రోడ్డు .... అనంతపురం
7. ఎవెన్యూ రోడ్డు ...... బెంగుళూరు
8. గాంధీ బజారు .... బెంగుళూరు
9 గాంధీ బజారు .... షిమోగా
10. మునిసిపల్ మార్కెట్ .... కర్నూలు
11. జయంతి బిల్డింగ్స్ ......బెంగుళూరు
12. మద్రాసు రోడ్డు .... కడప
13 రామన్‌కోయిల్ స్ట్రీట్..... చిత్తూరు
14. నారులకుట్లటరోడ్డు - నంద్యాల
15. గాంధీవిగ్రహంవద్ద - నర్సరావుపేట

16. అమ్మవారిశాలవద్ద, మార్కాపురం.

పుష్కరకన్య

"సరి యీ సూట్‌కేసు, యీ డబ్బు ఏమిటి" అడిగాడు రాము.

"మొదట ఏదో వుద్యోగంచేసి బ్రతకాలను కున్నాను. కాని విచ్చటకు వెళ్ళినా మగవారి మోసాలు; ఆడవారిని ఆదరిస్తున్నట్లు నటించి కామవాంఛలు తీర్చుకోవటం, వారిమీద అత్యాచారాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. చివరకు యీ జీవితం చాలించాలనుకున్నాను" అసలు విషయం చెప్పింది రాణి.

"పదండి! మీ యింటికి పంపుతాను" రామూ అన్నాడు.

"బాబోయ్! మా యింటికి వెళితే నన్ను బ్రతకనివ్వరు" అంది.

"సరే! మా యింటికి వెళదాం రండి" అన్నాడు రాము ఫోజుగా.

విధిలేక ఒప్పుకుంది రాణి. వేటగాడిముందు లేడిపిల్లలాగా చాలా అమాయకురాలిలా కనిపించింది

రామూ ఉద్యోగంలో చేరి చాలా కాలం అయినా పెళ్ళి కావలసిన యిద్దరు చెల్లెళ్ళు, చదువుకునే తమ్ముడుని, తల్లి, తండ్రిని పోషించే భారం వుండటంవల్ల రాము యింకా పెళ్ళి చేసుకోలేదు. రామూ తల్లి, తండ్రీ, వారి సొంత వూరులో వుంటున్నారు. అతని కుటుంబ బరువు బాధ్యతలు చూడటం రాము ప్రథమ ధ్యేయం

రామూతో పనిచేసే మరి యిద్దరు బ్రహ్మచారులు సోమేశ్వరరావు, భీమేశ్వరరావు కూడా రామూతోనే వుంటున్నారు. అందరూ వీరిని రాము, సోము, భీము అని పిలుస్తారు.

సోమేశ్వరరావుకి యీ మధ్యనే ఉద్యోగం వచ్చింది పెద్ద కట్నం ఆశించటంవల్ల, అతనికి పెళ్ళి కావటం లేదు భీమేశ్వర రావుకి మేనమామ కూతురుంది. ఆమె చదువు పూర్తయ్యే వరకూ పెళ్ళి ఆపాలన్నారు. మేనమామ ఆస్తిమీద మమకారంతో "భీము" యింకా పెళ్ళి చేసుకోలేదు.

రామూరావు రాణిని తీసుకొని వెళ్ళగానే బ్రహ్మచారులు ముగ్గురు కలిసి వుంటున్న యింట్లోని చిన్నగది ఖాళీచేసి ఆమె కిచ్చారు. ఆమె అందం అందరిని ఆకర్షించింది. మన్ను తిన్న పెంజెరులా వుండే రామూ అంత అందమైన అమ్మాయినే కాకుండా, చాలా డబ్బు, నగలూవున్న అమ్మాయిని పట్టాడనే ఆవేదన సోము, భీములని వేధించ సాగాయి

"అయితే పుష్కర స్నాన మహత్యం అతనికి అనుకూలించిందిలే" అనుకున్నారు.

"కృష్ణవేణి పుష్కర కన్యను ప్రసాదించిందిరా నీకు" అన్నారు వారిద్దరు.

అన్నీ వున్నా అణిగి మణిగి వుండే ఆ అమ్మాయిని చూస్తే చుట్టుపక్కల వారికి కూడా ముచ్చట వేసింది.

రోజులు దొర్లిపోయాయి.

"ఎంతకాలం యిలా బ్రతకమంటారు" కన్నీటితో అంది రామూతో ఒకరోజు రాణి.

"తొందరపడకు రాణీ! కొంచెం కాలం అనుకూలించగానే మనం పెండ్లి చేసుకుందాం" అన్నాడు రాము.

"నాతో పాటు మీరు కూడా బాధ పడతారా?" రాణి బాధగా అంది.

"ఏం పర్వాలేదు. మావాళ్ళు అంగీకరిస్తారు. సరే ముందు నీ నగలు, డబ్బు మీ వాళ్ళకి కబురుచేసి యిచ్చేద్దాం. ఏను నేనున్నానుగా" రాము తన అభిప్రాయం చెప్పాడు.

"ఒద్దండి! అంత బంగారం, డబ్బు వాళ్ళకిచ్చి మీకు భారం కావటం నా కిష్టం లేదు. ఈ విషయంలో నన్ను బాధ పెట్టవద్దు" రాణి తన అభిప్రాయం చెప్పింది.

ఒకరోజు అనుకోకుండా మధ్యాహ్నం ఆఫీసునుండి యింటికి వచ్చాడు సోమేశ్వరరావు. సరాసరి రాణి గదిలోకి వెళ్ళాడు. రాణి స్నానాల గదిలోనుంచి అప్పుడే వచ్చింది. బట్టలు సరిగా లేవు.

రామూకి ధర్మపత్ని అవుతుందని తరువాత సోము, భీము తనకు సోదరిలా చూస్తున్నారనుకున్న రాణికి, సోము రాక భయాన్ని ఆశ్చర్యాన్ని కల్గించాయి

"పరవాలేదు, తరువాత బట్టలు అవి అలంకరించుకుందురు, యిలా రండి. మళ్ళీ నేను ఆఫీసుకి వెళ్ళాలి" అన్నాడు సోము

చేసేదిలేక అలాగే వచ్చింది రాణి.

"ఏమిటి చెప్పండి? అంత అర్జంటు?" సోముని అడిగింది

సోము కళ్ళు ఆమె అందాన్ని త్రాగేలా అన్నట్లు తిలకించసాగాయి. ఆమె అంగ సౌష్ఠవం అతనిలో ఎన్నో వూహలు రేకెత్తించింది.

(44 వ పేజీ చూడండి)

ధర్మపథం

మానవ ప్రకృతి

– బులుసు వెంకటరమణయ్య

మానవుని ప్రకృతి చాలా విచిత్రమైనది. గృహకలహాలు వచ్చినప్పుడూ, పరిచితులతో మాటా మాటా వచ్చినప్పుడు బాగా తిట్టుకుని శాపనార్థాలు పెట్టుకున్నా— వారికి ఏదయినా అపాయం కలిగితే ఎంతో బాధ పడటం జరుగుతుంది. అలాగే ఎంతో చికాకు కలిగి జీవితంమీద నిస్పృహ కలిగి “చస్తే బాగుండును” అని అనిపించినా— మరి కొంతసేపటికి జీవితాశ కలుగుతూవే ఉంటుంది. అందువల్ల అట్టి అనుచితపు ఆలోచన ఉండకూడదు. అట్టి మాటలూ ఆడకూడదు.

ఒక కట్టెలమ్ముకునేవాడు ప్రతి రోజూ అడవికి పోయి కట్టెలు కొట్టి, తెచ్చి అమ్ముకుని కుటుంబాన్ని పోషించుకొనేవాడు. ఏ రోజు సంపాదించిన డబ్బులు ఆ రోజుకే సరిపోయేవి. రెక్కాడితే డొక్కాడేది. ఇట్టి దయనీయ జీవితం అతనిది.

ఒకనాడు ఉదయం అతడు తన పనికి పోవడానికి గడప దిగుతూ ఉండగా అతని భార్య “రేపు పండుగ రోజు. ప్రతి రోజుకన్న కొంత ఎక్కువగా కూరబూ అవీ తయారు చెయ్యాలి. భక్ష్యాలు కూడా వుండాలి. అందువల్ల ఈ దినం ఎక్కువ కట్టెలు కొట్టి తీసుకురావాలి” అని గట్టిగా హెచ్చరించింది. అతడు సమాధానం చెప్పకుండా అడవికి పోయి, మామూలు కంటె ఎక్కువ శ్రమపడి ఎక్కువగా కట్టెలు కొట్టి మోపుకట్టి సాయంకాలం ఇంటికి తిరుగు ముఖం పట్టాడు. మోయలేక మోయలేక ఆ కట్టెల మోపును మోసుకొని వస్తూ వుండగా, అది ఒకచోట తలమీద నుంచి జారిపోయి కింద పడిపోయింది. పగలల్లా పడిన శ్రమవల్ల అతనికి నిస్త్రాణ కలిగింది. శక్తి తగ్గిపోయింది. ఎంత ప్రయత్నించినా ఆ కట్టెలమోపును ఎత్తి తలపైని పెట్టుకోలేకపోయాడు. అతడు నిట్టూర్పు విడుస్తూ “జీవితం దుర్భరంగా ఉన్నది. ఓ మృత్యు దేవతా! ఎంత ప్రార్థించినా నీకు దయ రాకున్నది” అంటూ వాపోయాడు.

మృత్యు దేవత వానికి ప్రత్యక్షమయ్యెను. ఆ దేవతను చూడగానే భయము జనించెను. బుద్ధి మారిపోయి జీవితము పయి ఆశ కలిగెను. ఆ దేవత తన్ను చంపవచ్చినదని గ్రహించి అతడు నమస్కరించి “నన్ను చంపవలెనని కోరి నిన్ను ధ్యానింపలేదు. నాకు సహాయము చేయవలెనని కోరినాను బరువుగా ఉన్న ఈ కట్టెల మోపును నేను ఎత్తలేకున్నాను. నీవు నాకు సాయపడి దీనిని ఎత్తవలెనని కోరి నిన్ను ధ్యానించాను. నాకీ ఉపకారం చేసిపెట్టు” అని అతి తెలివిగా ఆ మృత్యుదేవతతో అన్నాడు.

ఆ మాటలకు ఆశ్చర్యపడి మృత్యు దేవత ముక్కుమీద వేలు వేసుకొన్నది.

ఆ కట్టెలవాడు కొంచెం సేపు విశ్రాంతి తీసుకుని తర్వాత లేని బలం తెచ్చుకొని ఎలాగో తలపైకి ఎక్కించుకుని కాళ్ళీడ్చుకుంటూ చాలా ఆలస్యంగా ఇలు చేరుకున్నాడు. ఎంత శ్రమకయినా సహించాడు కాని, ప్రాణాలు పోతే బాగుండునని అనుకోలేదు.

కష్టం కలిగేటప్పుడు నిరాశ కలగడం మానవులకు సహజం. అట్టి స్థితిలో నిరాశను వృద్ధి పొందించే ఆలోచనలు కాని, పలుకులు కాని ఉపయోగకరమైనవి కావు. ధైర్యంతో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడమే సముచితం.

పుష్కర కన్య

[18వ పేజీ తరువాయి]

“ఆ ఏమీలేదు. నీతో ఒక ముఖ్య విషయం చెప్పాలి. నిన్ను పుష్కర స్నానఘట్టం నుంచి రాము తీసుకువచ్చాడు. వాడు నాకు ప్రాణ స్నేహితుడు, కాని నీకు తగినవాడు కాదు. ఆ మధ్య ఒక అమ్మాయి అతనితో స్నేహం చేసి అతను సంసారానికి పనికిరాడని వదిలేసింది. అదీ సంగతి— యిక నీ యిష్టం” అన్నాడు సోము.

“పోనీలెండి ఎవరికర్మ ఎలావుందో” అంది మూర్ఖినట్టు.

“ఎందుకు అలా సరిపెట్టుకోవటం, నేను ఆదర్శవివాహం చేసుకోదలచాను. నీ అందం, నీ చందం నన్ను ఆకర్షించాయి. నీవు ఒప్పుకుంటే, మనం యిద్దరం పెండ్లి చేసుకుందాం. నీవు ఒప్పుకోకపోయినా నిన్ను వదలలేను, ఆలోచించుకో” సోము తన అభిమతం బెదిరించినట్టు చెప్పాడు.

“ఆడదాన్ని, మీరు అలా అనటం భావ్యం కాదు. ఆడదానికి ఒకసారే మనువండీ. అది నాకు తప్పిపోయింది. తరువాత రామూ నేను పెండ్లి చేసుకుందామనుకున్నాము. ఇప్పుడు యిక మనస్సు మార్చుకోలేను. మేమిద్దరం కనకదుర్గాలయానికి కూడా వెళ్ళి వచ్చాము” రాణి తన అభిప్రాయం ఖచ్చితంగా చెప్పింది.

“అంత చాదస్తం పనికిరాదు రాణీ” సోము అన్నాడు ఆవేశంగా.

“మరి రాము నా నగలు, డబ్బు మా వాళ్ళకిచ్చేదాం అంటున్నారు. మీరు చాలా కట్నంఆశిస్తున్నారు. అదెలాగండీ” అనుమానం వ్యక్తం చేసింది.

“వాడి మొహం వాడొక మూర్ఖుడు. నీవు మనస్సు మార్చుకో. మరల వస్తాను. యిది రహస్యంగా వుంచు” సోము ఆశగా చూపి వెళ్ళిపోయాడు.

ఒకరోజు రాణి రహస్యంగా భీమేశ్వర రావుకి ఒక చిన్న చీటీ పంపింది. అందులో యిలా వుంది—

“మీరు, రాము లేనప్పుడు, సోము వచ్చి తనను పెండ్లి చేసుకోమని నన్ను అడుగుచున్నాడు. రామూని ప్రేమించిన నేను, మరొకరిని ప్రేమించలేను. నా శ్రేయోభిలాషిగా మీరు సోముని మందలించి, రామూ గారిని నా వానిగా చేయాలని మిమ్మలను ప్రార్థిస్తున్నాను.”

అది అదునుగా తీసుకొని రామూకి, సోమూకి విరోధం పెట్టాడు భీము! ఆ చీటీ రామూకి చూపించటంతో రామూ కోపంతో కుమిలిపోయాడు.

“నాతో డైరెక్టుగా చెప్పకుండా భీముతో మంతనాలు ఏమిటి?” రామూ రాణిమీద అక్కసు పెంచుకున్నాడు.

ఒకరోజు మధ్యాహ్నం ఆఫీసు నుండి ఒంటరిగా వచ్చి భీము, రాణి గదిలోకి వెళ్ళి బలవంతంగా ఆమెను పట్టుకున్నాడు. ఆమె వదిలించుకోవటానికి ప్రయత్నించింది. అప్పటికే ఆమెను మంచంమీదికి తోసి మొహం మీద మొహం పెట్టాడు భీము కామోద్రేకంతో!

"మంచివారని చేరదీస్తే యిదా మీరు చేసేది" పమిట సర్దుకుంటూ అంది రాణి.

"అసలు విషయం చెబుతాను విను! మనం యిద్దరం పెండ్లి చేసుకుందాం. నీవంటే నాకు ప్రేమ" అన్నాడు భీము

"అదేలాగండీ! రాముగారూ, నేను ప్రేమించుకున్నాం కదా" అంది రాణి

"వాడిబొంద. వాడొక పేదపీనుగ సోముగాడు ఒక పిసినారిగాడు వాళ్ళు యిద్దరు ఎందుకు? మనం తగిన జంట" ఆమె ముంగురులను సవరించాడు భీము

"మనం యిద్దరం పెండ్లి చేసుకుంటే మరి మీ మేనమామగారి అమ్మాయి సంగతేమిటి" రాణి అడిగింది

"అది వుంటుంది మనతోనే! లేకపోతే మరోచోట పెడదాం. నీ బంగారం, నీ డబ్బు చాలు మనకి" భీమేశ్వరరావు అసలు అతని అభిమతం చెప్పాడు

"అంటే నా ఆస్తి అదీ చూసి మీరు ప్రేమించిన మేనమామ కూతురిని ఒదులుతారా? మాలో ఎవరినో ఒకరిని ఉంపుడుగత్తెగా వుంచుకుంటారన్న మాట" భయాన్ని వ్యక్తం చేసింది రాణి

"ఆ అనవసర ప్రసంగం మాని, మన పెండ్లి విషయం ఆలోచించు. మళ్ళీ వస్తాను"

కత్తుల బోను

భూమ్మీద పడగానే
మెరిసే కత్తితో
బొడ్డు పేగును కోసి
తల్లినీ పిల్లనూ దూరంచేసే
ఈ లోకం కత్తులబోను
అమ్మ కడుపులోనే
అమృత లోకం.

— యం. జ్ఞానసుందరరావ్

అల్టిమేటంయిచ్చి భీము వెళ్ళిపోయాడు.

"అయినా నేను అంత తేలిగ్గా మనస్సు మార్చుకోలేనండీ" ఏడ్పు మొహంతో అంది రాణి, అతను వెళ్ళిపోబోయే ముందు.

ఒక సాయంత్రం ముగ్గురు వచ్చేసరికి యింటి తలుపులు అన్నీ తీసి వున్నాయి రాణి లేదు. ఆతురతతో అంతా వెతికారు. వారికి రాణి నగలపెట్టె తప్ప ఏమీ కనిపించలేదు. వెంటనే ఎవరి పెట్టెలు వారు వెదుక్కున్నారు.

రాము మాత్రం కుర్చీలో కూలబడి, రాణి అలా ఎందుకు చేసిందో ఆలోచించసాగాడు.

ఇంతలో సోము, భీము కంగారుగా రాము దగ్గరకు వచ్చి సోముది నాల్గు వేలు పోయినట్లు, భీముది ఎనిమిది వేలు పోయినట్లు రాముతో చెప్పి గొల్లుమన్నారు.

అంతకు ముందు రాణి అడ్రసు తెలుసుకొని ఆమె నగలు ఆమెకు చేర్చాలని రాము పట్టుపట్టాడు. వారిద్దరు అలా వద్దు అమ్ముదామన్నారు. ఆ గొడవ గొడవగా వుండగానే వారి వస్తువులు వెదకసాగారు.

ఇప్పుడు ఆ నగలు అమ్మి సోము, భీము తమవి పోయిన సొమ్ము రాబట్టుకోవాలనుకున్నారు

చేసేదిలేక, మిగిలిన సొమ్మే రాణికి పంపుదామని రాము కూడా అంగీకరించాడు.

రాము, సోము, భీము ఒక నగల వర్తకుని దగ్గరకు తీసుకుని వెళ్ళారు నగలు.

ఆ వర్తకుడు నగలు చూసి వీళ్ళవంక అనుమానంగా చూడసాగాడు.

"ఏమిటండీ! అలా చూస్తారేం? తొందరగా కానీయండి" అన్నాడు భీము సహనం కోల్పోయి.

"ఏమిటయ్యా యిచ్చేది? పెద్దమనుషులలాగా ప్రవర్తిస్తూ యీ గిల్టు నగలు అమ్మజూపుతున్నారు మిమ్మల్ని ముగ్గురిని పోలీసులకి పట్టిస్తాను" నగల వ్యాపారి గొంతు చించుకొని అరవసాగాడు.

"సరేలేవయ్యా తెలియక తెచ్చాం" ఒకరి మొహం ఒకరు చూసుకొని యింటికి తిరిగి వచ్చారు ముగ్గురూ.

విచారంగా కూర్చున్న వారి దృష్టిని వారపత్రికలోని ఒక వార్త ఆకర్షించింది.

"నిరుద్యోగంతో క్రుంగిపోయిన ఒక యువతి, ఆత్మహత్య చేసుకుంటున్నట్లు నటించి చాలామంది యువకులను మోసం చేస్తున్నట్లు తెలిసింది. పెద్ద కుటుంబాన్ని పోషించే బాధ్యతవల్ల ఆమె ఎన్నో ఉద్యోగాలకు ప్రయత్నించి విఫలమయినట్లు, కొందరు ఆమెను పర్సనల్ సెక్రటరీగా పెట్టుకొని కామవాంఛలు తీర్చుకొని వదిలివేసినట్లు, మరికొందరు ఆమెను మోసం చేసి మధ్యలో వదిలివేసినట్లు చెప్పబడుతూంది. అందువల్ల ఆ యువతి సంఘం చేసిన అన్యాయానికి, సంఘంపైన పగ తీర్చుకుంటున్నట్లు ఆమె ప్రవర్తన వల్ల తెలుస్తున్నది. పుష్కర సంవత్సరంలో ఆ పుష్కర కన్య వలలో పడకుండా యువకులను పోలీసులు హెచ్చరిస్తున్నారు!"

పుష్కరకన్య వలలో పడకుండా పోలీసులు యువకులను హెచ్చరిస్తున్నారనే లైను ముగ్గురు మరొక్కసారి చదువుకుని కుర్చీలలో కూలబడి పోయారు.